

తొలిరోజు మంచులింగం దర్శించుకున్న
12 వేల మంది భక్తులు 2 లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | ఆదివారం | 05 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 294 | పేజీలు : 12 | వెల : 5/-

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ



**జయపుర, నీలగిరివార్త డెస్క్ :**

పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు.కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ-పెట్రోకెమికల్‌కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ. 1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్,

మిగతా 2వ పేజీలో..

## భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం


- అప్పులపై తప్పుడు లెక్కలు
- రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు
- బిఆర్ఎస్ దిగిపోయేనాటికి అప్ప రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే.
- మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, నీలగిరివార్త :**

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ. 5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ. 15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శించారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు రూ. 4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని

మిగతా 2వ పేజీలో..





## 20 నుంచి పార్లమెంట్

- వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారు
- ఆగస్ట్ 13వరకు ఉభయ సభలు
- కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు.

2 లో..

## సత్యసాయి ఆస్పత్రిలో లైగర్!

- హాస్పిటల్‌ను సందర్శించిన నటుడు విజయ్ దేవరకొండ
- ఇక్కడ చిన్నారులకు హృద్రోగ చికిత్సలు చేయడం అభినందనీయం
- సత్యసాయి స్కూల్ విద్య వల్లనే ఇంతటి వాడినయ్యానని వెల్లడి



**సిద్దిపేట, నీలగిరివార్త :**

జిల్లాలోని కొండపాక సత్యసాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు. తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని..

మిగతా 2వ పేజీలో..

## మిడ్జిల్‌లో నాటిన మొక్క.. మహావృక్షమైంది


- పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం
- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- పాలమూరు బిడ్డలు పార పట్టగలరు.. పాలించగలరు
- మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే
- బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- వారికి వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి
- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సిఎం రేవంత్ రెడ్డి



**మహబూబ్‌నగర్, నీలగిరివార్త :**

ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు.తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి

మిగతా 2వ పేజీలో..



## ఆస్ట్రేలియా పర్యటనకు ముందే బెదిరింపులు

**ఫేస్‌బుక్ పోస్ట్ ద్వారా ప్రధాని మోడీకి హెచ్చరికలు**

భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా బెదిరింపులు వచ్చాయి. ఈ కార్యక్రమాల ప్రమోషన్ కోసం ఉద్దేశించిన ఒక ఫేస్ బుక్ పోస్టుకు కామెంట్ రూపంలో నిందితులు ఈ బెదిరింపులకు దిగారు.

2 లో..

## వర్షాభావ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించండి

- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు సిద్ధం చేయండి
- రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించండి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సంజయ్ జాజు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాల అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లు సిఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. వర్షభావ పరిస్థితులను అధిగమించేందుకు జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలను తక్షణమే సిద్ధం చేయాలని, దీనివల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయం, ఆరోగ్యం, సురక్షిత తాగునీరు, విద్యా శాఖల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన, రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల సరఫరా జరిగేలా గట్టి నిఘా ఉంచాలని, పంటల వైవిధ్యం పై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన

మిగతా 2వ పేజీలో..

## ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు

**భారత బృందంలో బీహార్ గవర్నర్, కేంద్రమంత్రి**



**టెహ్రాన్, నీలగిరివార్త డెస్క్ :**

అమెరికా దాడుల్లో మృతిచెందిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28న మరణించిన 86ఏళ్ల ఖమేనీకి చివరి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు టెహ్రాన్ నగరానికి తరలివచ్చారు. దేశ జెండాతో కప్పిన ఖమేనీ పార్థివదేహాన్ని నల్ల తలపాగా ఉంచిన శవపేటికలో పెట్టి అంతిమ సందర్శనకు ఉంచారు. అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఖమేనీ కుటుంబ సభ్యుల

మిగతా 2వ పేజీలో..




## కవితకు ఎన్నికల సంఘం షాక్

- టిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకోవాలని నోటీస్
- అలాంటి ప్రసక్తి లేదంటూ స్పష్టం చేసిన కవిత
- అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడి

కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

2 లో..



## భార్యను కత్తితో పొడిచి చంపిన భర్త

2 లో..

## అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం పెంచాలి

- క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్ కు అత్యంత ప్రాధాన్యత
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి
- అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం



**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలనునెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది.ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డబుల్ ఎల్ఐజి అర్బన్ హౌసింగ్‌పై కూడా

మిగతా 2వ పేజీలో..

## సంజీవనిలో డేటా ఇంటిగ్రేషన్ కీలకం

- కుప్పం ప్రభుత్వ ఆస్పత్రిలో పలు సేవలు ప్రారంభం
- డ్రగ్స్, గంజాయిపై కఠినంగా ఉండాలని ఆదేశం
- వాకింగ్ ట్రాక్ పరిశీలించిన సీఎం చంద్రబాబు



**కుప్పం, నీలగిరివార్త :**

సంజీవని కార్యక్రమంలో డేటా అనుసంధానమే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్ నుంచి ఆస్పత్రి పరిశుభ్రత వరకు ప్రతీ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కుప్పం నియోజకవర్గ పర్యటన రెండో రోజు కుప్పం ప్రాంతీయ ఆస్పత్రిలో సీటీ స్కాన్, డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించి సేవలను పరిశీలించారు. సంజీవని ప్రాజెక్టు అమలు, వైద్యారోగ్య రంగంలోని ఆవిష్కరణలు, డ్రగ్స్ నివారణ చర్యలపై అధికారులతో మాట్లాడారు. డిజిటలైజేషన్‌తో పాటు డేటా ఇంటిగ్రేషన్ అవసరం కుప్పం ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్, డయాలసిస్ సెంటర్లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సీటీ స్కాన్ ద్వారా రోజుకు ఎంత మందికి సేవలు అందించగలరని సీఎం ప్రశ్నించారు. రోజుకు 30, 40 మందికి

మిగతా 2వ పేజీలో..

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**మియాపూర్ నీలగిరి వార్త**

మియాపూర్ లో ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భం గా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కార్యాలయంలో ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దివ్య, భాస్కర్,శ్రీను చౌదరి తదితరులు పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ప్రసాద్ రెడ్డి ని సత్కరించడం గౌరవం, సద్భావనకు చిహ్నం గా నిలచింది.



# ప్రొద్దున్నే ఉద్యమాలు..రాత్రి రహస్య ఒప్పందాలు..!





**కార్పొరేట్ విద్యాసంస్థల తో కుల సంఘాలు ఒప్పందాలు.**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధిజులై 04**

కరీంనగర్ లో విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ప్రకటిస్తున్న కొంతమంది సంఘ నాయకులు పగటి వేళల్లో కళాశాలల ఎదుట ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, మీడియా సమావేశాలు, సోషల్ మీడియాలో హల్చల్, రాత్రి కాగానే సెటిల్మెంట్లు.. కాలేజీలలో లాడ్జిలలో రహస్య మంతనాలు తీవ్రస్థాయిలో విమర్శలు చేసే నాయకులే, రాత్రి సమయాల్లో అదే విద్యాసంస్థల యాజమాన్యాలతో రహస్యంగా సమావేశమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరీంనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున కుల సంఘాలతో చర్చలు జరుగుతున్నాయి. కొందరు విద్యార్థుల, తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్న అనుమానాల ప్రకారం, ఉద్యమాల పేరుతో యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి, ఆ తరువాత తెర వెనుక రాజీలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. వ్యక్తిగత ప్రయోజనాల కోసమా ? ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే అధిక ఫీజులు,బలవంతపు వసూళ్లు, హాస్టల్ సమస్యలు, నాసిరకం భోజనం, పుస్తకాలు యూనిఫామ్, అధ్యాపకుల కొరత, అనుమతుల ఉల్లంఘనలు వంటి అంశాలపై కొందరు విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి. వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రతి ప్రవే ట్ స్కూల్లలో తనిఖీలు చేయాలి ఫీజుల పట్టికను నోటీసు బోర్డులో మరియు టీచర్స్ యొక్క చదువులు మెనూలో పెట్టాలని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# స్పాట్ అడ్మిషన్ లో విద్యార్థులకు అండగా.

ఒరిజినల్ ౹జ లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు తక్షణ సహాయం.

విద్యాసంవత్సరం వృథా కాకుండా స్పాట్ అడ్మిషన్‌లో అవకాశం కల్పించాలని అధికారులను కోరిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

కళాశాల ప్రిన్సిపాల్, అధికారులతో స్వయంగా మాట్లాడి అడ్మిషన్ మార్గం సుగమం చేసిన ఎంపీ.

అడ్మిషన్ కోల్పోయే పరిస్థితి నుంచి విద్యార్థులకు ఊరట.

ఒక ఫోన్ కాల్తో విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన.

ప్రతి విద్యార్థి భవిష్యత్తే తన ప్రాధాన్యత అని మరోసారి చాటిన.

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ, విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపే వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మరోసారి తన స్పందనతో విద్యార్థులకు అండగా నిలిచారు. ఈరోజు వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలల్లో నిర్వహించిన స్పాట్ కౌన్సిలింగ్ సందర్భంగా ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ (౹జ) లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఎంపీ డా.కడియం కావ్య కీలక సహాయం అందించారు.
రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌లో చదివిన మంచిర్యాల జిల్లాకు చెందిన డి. ఆశిత్‌తో పాటు మరో విద్యార్థి, ౹జ ఆలస్యంతో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడింది. అవసరమైన ఒరిజినల్ పత్రాలు లేకపోవడంతో కళాశాల యాజమాన్యం అడ్మిషన్ ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.
ఈ విషయం పై విద్యార్థులు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని సంప్రదించి తమ సమస్యను వివరించారు. విద్యార్థుల ఆవేదనను గమనించిన ఎంపీ డా.కడియం కావ్య తక్షణమే స్పందించి, స్వయంగా కళాశాల ప్రిన్సిపాల్ సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఒరిజినల్ ౹జ సమర్పణకు కొంత గడువు ఇవ్వాలని, చిన్నపాటి ఆలస్యంతో విద్యార్థుల విద్యాసంవత్సరం వృథా కాకుండా స్పాట్ అడ్మిషన్‌లో వారికి అవకాశం కల్పించాలని అధికారులను కోరారు.
వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి, విద్యార్థులకు తాత్కాలిక అవకాశం కల్పిస్తూ సీట్లు కేటాయించేలా చర్యలు చేపట్టారు. దీంతో అడ్మిషన్ కోల్పోయే పరిస్థితిలో ఉన్న విద్యార్థులకు పెద్ద ఊరట లభించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల ప్రతినిధులు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఒక ఫోన్ కాల్‌తో మా భవిష్యత్తును కాపాడారు. సమయానికి స్పందించి మా విద్య కొనసాగేందుకు సహకరించారు" అని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య, ఉపాధి, యువత సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సమస్యపై వెంటనే స్పందిస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, విద్యార్థులకు అండగా నిలుస్తూ మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు



# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80 వ వర్ధంతి సందర్భంగా

ఉర్సుగుట్ట జంక్షన్, నాయుడు పంపు జంక్షన్ లో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని.

వరంగల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన.

వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్లి రవి, సంఘ సభ్యులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ సాయుధ పోరాట రైతాంగవీరుడు తొలి అమరుడై న దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్ట ప్రధాన రహదారులకు దొడ్డి కొమురయ్య పేరును నామకరణం చేయుటకు ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం రోజున వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కి వినతి పత్రం ఇచ్చారు. నిరుపేద సామాన్య కుటుంబంలో పుట్టిన కురుమ కులంనకు సంబంధించిన దొడ్డి కొమురయ్య మరణంతోనే తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమైందని పెత్తందారులు రజాకారులు జమీందారులు పటేల్ల పాలనకు చరమగీతం జరిగిందన్నారు అటువంటి పోరాట యోధుని రూపురేఖలు పోరాట విషయంలో నేటి తరానికి తెలియజేయడానికి ప్రతి జిల్లా కేంద్రంలో ప్రభుత్వపరంగా విగ్రహములను ప్రతిష్టించి కొన్ని రహదాలకు దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలని దొడ్డి కొమురయ్య మరణించి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు ప్రభుత్వాలు విగ్రహములను ప్రతిష్టించడంలో శ్రద్ధచూపలేదని ఇప్పటికైనా తమరు చొరవ చూపి వరంగల్ జిల్లా కేంద్రంలో ని నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ వద్ద గాని ఉర్సుగుట్ట జంక్షన్ వద్ద



దొడ్డికొమురయ్య విగ్రహం ప్రతిష్టించి హంటర్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి నాయుడు పెట్రోల్ పంప్ వరకు ఉన్న రహదారికి దొడ్డి కొమురయ్య పేరు నామకరణం చేయాలని వరంగల్ జిల్లా కురుమ సంఘం కన్వీనర్ మరుపల్ల రవి కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కురుమ సంఘం నాయకులు కోరె కృష్ణ, మండల హరీష్, జినుక రమేష్, మండల నరసింహారావు, నరిగే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను విజయవంతం చేయాలి

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రాష్ట్రంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు. ఈరోజు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 24,37,41 డివిజన్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు మాట్లాడుతూ ఓటర్ల వివరాల సేకరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఇంటికి వెళ్లి గణన నిర్వహించాలని, శాశ్వతంగా నివాసం మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం ధృవీకరించి చర్యలు చేపట్టాలని కొండా మురళి సూచించారు. బూత్ స్థాయి అధికారు (బీఎల్ఓ )లు చేపడుతున్న ఇంటింటి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్న కొండా మురళి గారు గణన పత్రాలను స్వయంగా ఓటర్లకు అందజేసి



పూర్తి సమాచారం నమోదు చేయాలని ఆదేశించారు. శాశ్వతంగా నివాసం మారినవారు, మరణించినవారు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను బీఎల్ ఓ యాప్ ద్వారా పరిశీలించి నిబంధనల మేరకు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. అలాగే ఓటర్లు తమ వివరాలను ఆన్లైన్లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉందని, ఎన్నికల సంఘం అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రజలకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు తెలిపారు. అలాగే వరంగల్ తూర్పుకోట లోని ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా చర్యలు చేపట్టాలని హౌసింగ్ అధికారులతో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి గారు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ వరంగల్ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో స్పాట్ కౌన్సెలింగ్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హనుమకొండ జిల్లా సమన్వయ అధికారి.

పి. సుధా కృష్ణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హన్మకొండ జిల్లా సమన్వయ అధికారి (డి.సి.ఓ.) పి. సుధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వర్ధన్నపేట ప్రస్తుతం మడికొండ వద్ద ఉంది మడికొండ గురుకుల బాలుర, బాలికల జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కౌన్సెలింగ్ కేంద్రాలు:జూలై 6న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలుర), వర్ధన్నపేట ప్రస్తుతం మడికొండ వద్ద నడుస్తున్నది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు), మడికొండ. దరఖాస్తుల స్వీకరణ సమయం:జూలై 6న ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు. మెరిట్ జాబితా ప్రకటన: మధ్యాహ్నం 1.45 గంటలకు,కౌన్సెలింగ్ ప్రారంభసమయం: మధ్యాహ్నం 2.00 గంటల నుంచి. సీట్ల కేటాయింపు విధానం: పదో తరగతిలో సాధించిన మార్కుల ప్రతిభ (మెరిట్) ఆధారంగా మాత్రమే సీట్లు కేటాయించడం జరుగుతుంది.



## కొణిజేటి రోశయ్య గారి సేవలు చిరస్మరణీయం: షాద్‌నగర్‌లో ఘనంగా 93 జయంతి వేడుకలు

**నీలగిరి వార్త షాద్ నగర్ ప్రతినిధి**

షాద్‌నగర్, జూలై 4: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నిరాడంబర నాయకుడు, రాజకీయ ధీశాలి కొణిజేటి రోశయ్య గారి జయంతి కార్యక్రమం శనివారం షాద్‌నగర్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆవరణలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు రోశయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు రోశయ్య గారి రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. దశాబ్దాల పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా, అత్యంత సంయమనంతో రాజకీయాలను నడిపిన ఆయన శైలి నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు: ఈ నివాళి కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ సారపు రమేష్ కుమార్, షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం సలహా సంఘం సభ్యులు ఏంసాని శ్రీనివాస్, వాసవి క్లబ్ ప్రతినిధులు పాండురంగయ్య, గుంత సత్యనారాయణ (అధ్యక్షులు), సోమ శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి), గజవాడ యశ్వంత్ రాజ్ (కోశాధికారి), గుడుపల్లి రమణ, సామాజిక కార్యకర్త నీల రవీందర్, ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ, రంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మలిపెద్ది శ్రీనివాస్ మరియు యమ శ్రీనివాస్, హరిబాబు, వీరేష్ పాల్గొన్నారు.?అలాగే, తెలంగాణ మహిళా విభాగ్ సభ్యులు సరాపు అనంతలక్ష్మి, వేముల శారద మరియు వనితా క్లబ్ అధ్యక్షురాలు చంద్రిక తదితరులు పాల్గొని రోశయ్య గారికి నివాళులర్పించారు. రోశయ్య గారు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.



## పలు వివాహావేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

షాద్ నగర్ పట్టణంలో జరిగిన పలు వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ శుభకార్యాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .



## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా ముద్దంగుల తిరుపతి నియామకం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**



రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ కి చెందిన ముద్దంగుల తిరుపతి ని నియమించారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ముద్దంగుల తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఎఐసిసి కమిటీ సభ్యులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ల తో పాటు తన నియమాకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, నాయకురాలకు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, నాయకురాలకు శ్రేయోభిలాషులందరికీ ముద్దంగుల తిరుపతి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విలువలకు కట్టుబడి రంగారెడ్డి జిల్లా ప్రజల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు ప్రజల ఆశీస్సులు పార్టీ శ్రేణుల సహకారంతో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై04**



ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో పనిచేస్తోందని, ఉద్యోగులు ఎలాంటి అపోహలకు గురికావద్దని టీఎన్‌జీవోల కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్న ఆయన, త్వరలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగే ఉన్నతస్థాయి సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జేఏసీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొని ఎంప్లాయీ హెల్త్ స్కీం అమలుకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ ఆసుపత్రుల యాజమాన్యాలతో ఇప్పటికే పలుమార్లు చర్చలు జరిపినట్లు వెల్లడించిన ఆయన, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉద్యోగుల ఆరోగ్య పథకాలను సైతం క్షుణ్ణంగా అధ్యయనం చేసి, వాటిలోని ఉత్తమ విధానాలను తెలంగాణలో అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు లభిస్తున్న వైద్య సదుపాయాలకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు అత్యాధునిక, పారదర్శక, నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా కొత్త ఎంప్లాయీ హెల్త్ స్కీంను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఎంప్లాయీ హెల్త్ ట్రస్ట్ నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా సమర్థులైన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ట్రస్ట్ సమర్థవంతంగా పనిచేసేలా అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీఆర్సీ, డీఏల అంశాలపై ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, ఉద్యోగులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. పెండింగ్ డీఏ బకాయిలు, ఏరియర్ల చెల్లింపుల విషయంలో కూడా ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం నిరంతరం చర్చలు జరుపుతోందని, ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ నివేదిక ఆధారంగా త్వరలో విధివిధానాలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగకుండా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక సూచనల మేరకు ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం ఇప్పటికే దాదాపు పూర్తిస్థాయిలో క్లియర్ చేసిందని, మిగిలిన బకాయిలను కూడా దశలవారీగా విడుదల చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, వారి బకాయిలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించే విషయంలో ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతున్న ఉద్యోగుల సంక్షేమ విధానాలు దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉద్యోగుల సంక్షేమ, ఆరోగ్య భద్రతా విధానాలను అధ్యయనం చేసి, వాటిలోని అత్యుత్తమ అంశాలను తెలంగాణలో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని, త్వరలోనే ఉద్యోగుల అనుమానాలకు తెరదించే విధంగా పలు కీలక నిర్ణయాలు వెలువడనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. "సభ్యత్వం అంటే కేవలం డబ్బుల సేకరణ కాదు... అది గులకరాళ్ల సేకరణ కాదు... ఉద్యమకారుల సేకరణ. సభ్యత్వమే సంఘ బలానికి, ఐక్యతకు, చట్టబద్ధమైన ప్రతినిధ్యానికి ప్రతీక. సభ్యత్వం ఉన్న ప్రతి ఉద్యోగికి సంఘం అండగా ఉంటుంది. మన సంఖ్యే మన బలం, మన ఐక్యతే మన విజయానికి పునాది" అని మారం జగదీశ్వర్ స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, లవ కుమార్‌తో పాటు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరలో సభ్యత్వంపై ఈ సందేశం చేరడంతో పత్రికా ప్రకటనకు ఉద్యమ స్ఫూర్తి, సంఘ బలం, సభ్యత్వం ప్రాముఖ్యత మరింత స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ కేంద్ర సంఘం నాయకులు , రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ అధ్యక్షుడు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంతరావు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్ నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ జిల్లా నాయకులు లవ కుమార్ అస్గర్ అలీ కరుణాకర్ నారాయణ మర్రి శ్రీనివాస్ బాలాజీ తో పాటు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# షేర్స్ బజార్. పేరిట ప్రజలకు కుచ్చుటోపి పెట్టిన భూపాల్ నాయక్.

**అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు టోకరా....**

**కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ ను నమ్మి మోసపోయిన పెట్టుబడిదారులు**

**సైబరాబాద్ ఈ.ఓ.డబల్యూ అధికారాలను ఆశ్రయించిన బాధితులు...**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**




అధిక వడ్డీలు ఇస్తామంటూ నమ్మబలికి, అమాయక ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన 'కిసాన్ పరివార్' సంస్థల నిర్వాహకుడు భూపాల్ నాయక్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ పేరిట కంపెనీలను స్థాపించిన భూపాల్ నాయక్, పెట్టుబడిదారులను భారీగా ఆకర్షించి చివరకు బోర్డు తిప్పేశాడు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్..?ఈ భారీ కుంభకోణానికి సంబంధించి గుజరాత్ పోలీసులు గతంలోనే భూపాల్ నాయక్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాగా, పది రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు, తదుపరి విచారణ నిమిత్తం అతడిని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని గుజరాత్ నుండి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం. సైబరాబాద్ సీపీ ఆఫీస్ మెట్లెక్కిన బాధితులు?తమకు జరిగిన అన్యాయంపై బాధితులు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 2022 నుంచి తాము ఈ సంస్థలో పెట్టుబడులు పెడుతున్నామని, ప్రారంభంలో ఏడాది పాటు సక్రమంగానే వడ్డీలు చెల్లించి, ఆ తర్వాత నమ్మించి ముంచేశారని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరంపై స్పందించిన పోలీసులు, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు.?దేశవ్యాప్తంగా 6,000 మంది బాధితులుఈ కుంభకోణంలో దేశవ్యాప్తంగా సుమారు 6,000 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 1,200 మంది వరకు మోసపోయారు. మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఈ మోసం సాగింది. బాధిత మహిళ ఆవేదన..నా కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బులన్నీ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశతో ఇందులో పెట్టుబడి పెట్టాను. తీరా వీళ్లు బోర్డు తిప్పేయడంతో వేరే దారి లేక అప్పులు చేసి కూతురి పెళ్లి చేయాల్సి వచ్చింది. మాలాంటి మధ్యతరగతి వాళ్లంతా రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని మాకు న్యాయం చేయాలి అన్ని వారు కోరారు.?కంపెనీల పేరిట వేల కోట్లు వసూలు చేసిన ఈ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.

## ఎంటిటీఎస్ శిక్షణ శిబిరాన్ని పూర్తి చేసుకున్న సాత్వికకు అభినందనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉన్నత గణిత మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గణిత ప్రతిభా వికాస శిక్షణ శిబిరం (ఎంటిటీఎస్)కు యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన తుది సంవత్సరం విద్యార్థిని సాత్విక ఎంపికైంది. దేశవ్యాప్తంగా 40 మంది విద్యార్థులను ఎంపిక చేసిన ఈ శిబిరానికి తెలంగాణ నుంచి ఇద్దరు ఎంపిక కాగా, వారిలో సాత్విక ఒకరు. కేరళలోని తిరువనంతపురంలో నెలరోజుల పాటు గణితశాస్త్ర ప్రాథమిక అంశాలతో పాటు బీజగణితం, వాస్తవ విశ్లేషణకు సంబంధించిన అంశాలను ప్రముఖ అధ్యాపకులు బోధించారు. శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన సాత్వికను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి అభినందించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, గణితశాస్త్ర విభాగాధిపతి నాగయ్య, అధ్యాపకులు రవికుమార్, మంజుల, శ్రీలక్ష్మి, మౌనిక తదితరులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



## జర్నలిస్టుల పిల్లలకు విద్యాశాఖ ఫీజు రాయితీ సర్క్యులర్ వెంటనే విడుదల చేయాలి: టీయూడబ్ల్యూజే డిమాండ్.

**దేవరకొండ నీలగిరి వార్త**



జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం ప్రకటించిన విద్యా ఫీజు రాయితీని వెంటనే అమలు చేయాలని, అందుకు సంబంధించిన అధికారిక సర్క్యులర్‌ను విద్యాశాఖ తక్షణమే విడుదల చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు శనివారం డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా టీయూడబ్ల్యూజే ప్రతినిధులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారిని ( డిఈఓ ) కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని, వారి పిల్లల చదువు కోసం ప్రభుత్వం ఇచ్చే రాయితీ ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నప్పటికీ, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రాయితీ అమలయ్యేలా సర్క్యులర్ విడుదల చేయాలని వారు కోరారు. ఒకవేళ విద్యాశాఖ నిర్లక్ష్యాన్ని వీడకపోతే, టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## పెద్దేవం లో వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో శనివారం వంగవీటి మోహన రంగా 79వ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రంగా యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వంగవీటి మోహన రంగా విగ్రహానికి నాయకులు, యువత పాలాభిషేకం చేశారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కేక్ కట్ చేసి ఆయన జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వక్తలందరూ వంగవీటి మోహన రంగా అడుగుజాడలను స్మరించుకున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల పక్షాన నిలబడి రంగా చేసిన త్యాగాలను, ఆయన చేపట్టిన పోరాటాలను ఈ సందర్భంగా కొనియాడారు. సమాజ హితం కోసం, నిరుపేదల అభ్యున్నతి కోసం రంగా చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు .

ఈ కార్యక్రమంలో నాయకులు నామన చిన్న బురయ్య, ముప్పనపల్లి వీరబాబు, కల్లూరి సుబ్రహ్మణ్యం, బోడపాటి కాశీ, గెడ్డం గాంధీ, సిద్ధంశెట్టి స్వామి, ముప్పనపల్లి మణి రాంబాబు, కోడి పవన్, నరాలశెట్టి వీరబాబు, గంగాధర, కేశవరపు హేమంత్, ముప్పనపల్లి కల్కి మరియు పెద్ద సంఖ్యలో రంగా యూత్ సభ్యులు పాల్గొన్నారు



## దొమ్మేరులో ఘనంగా వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు శనివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మెయిన్ రోడ్ సహకార సొసైటీ వద్ద ఉన్న రంగా విగ్రహానికి అభిమానులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ ఈస్ట్ గోదావరి జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్మన మణిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంగా కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడని కొనియాడారు. కులమతాలకు అతీతంగా నిస్సహాయుల కష్టాలను తీర్చడంలో ఆయన చూపిన చొరవ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజాసేవ కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం అందించే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో చౌటుపల్లి వీరన్న, నగల్లపాటి శ్రీను, జడ్డు పెద్దా కాపు, సీత నవీన్, శివ, సాయి, మణి, పండు, వెంకటేష్‌తో పాటు పలువురు మిత్రమండలి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ కార్గోను ప్రైవేటు పరం చేస్తే ఉద్యమమే.

### సిపిఐ జిల్లా కార్యదర్శిపంజాల శ్రీనివాస్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జులై 04**

లాభాల బాటలో నడిచే ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూడడం సిగ్గుచేటైన చర్య అని వెంటనే ఆర్టీసీ కార్గో ప్రైవేట్ పరం చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వంఆర్టీసీనష్టపోతుందనే ఉద్దేశముతో ఆర్టీసీలో కార్గోను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఎన్నో లాభాలు ఆర్టీసీ గడిచిందని కానీ నేడు అదే కార్గో అప్పుల ఊబిలోకి పోయిందనే సాకుతో ఇప్పుడున్న ప్రభుత్వం ప్రవేట్ పరం చేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గుచేట ఆయన చర్యని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కార్గో ద్వారా ఏటా వంద నుంచి 120 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆదాయం వస్తుందని దీనిని గతంలో జరిగినటువంటి టెండర్లలో 35 కోట్లకు ఒక ప్రైవేటు సంస్థకు టెండర్ అప్పగించడం చూస్తుంటే ఇందులో అవినీతి జరిగిందనిఅర్థమవుతుందన్నారు. ఆర్టిసి సంస్థను కాపాడాల్సినటువంటి పెద్దలే సంస్థను పూర్తిగా నష్టాల్లో చూపించి మూసివేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గుమాలిన చర్యని ఆయన విమర్శించారు. కొత్తగా ఏర్పాటు అయిన అగ్రిమెంట్ ఈ ఆగస్టు ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉందని దీంతో కార్గో పై ఆధారపడ్డ దాదాపు 500 మందికి పైగా హమాలీల బతుకులు రోడ్డున పడే ప్రమాదం కూడా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్గో ప్రైవేటీకరణను నిలిపివేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## చిక్కాల రైతులకు పుంత రోడ్డు కష్టాలు: అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు : చాగల్లు మండలం చిక్కాల గ్రామంలోని పెరుమాళ్ళకుంట – అమ్మిగుంట మధ్య ఉన్న పుంత రోడ్డు ఆక్రమణలకు గురికావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 60 అడుగుల వెడల్పుతో ఉన్న ఈ పాత పుంత రోడ్డు, ప్రస్తుతం ఆక్రమణల కారణంగా మరియు ఇరువైపులా చెట్లు మొలవడం వల్ల కేవలం 10 అడుగుల సన్నని కాలిబాటగా కుంచించుకుపోయింది. దీనివల్ల సుమారు 300 ఎకరాల్లో సాగవుతున్న పామాయిల్, కొబ్బరి, కోకో, అరటి వంటి వాణిజ్య పంటలను మార్కెట్‌కు తరలించడం రైతులకు తలకుమించిన భారంగా మారింది.?రవాణా సౌకర్యం లేక వ్యవసాయ ఉత్పత్తులను ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లడం సాధ్యం కాకపోవడంతో రైతులు నిత్యం అవస్థలు పడుతున్నారు. పంటను సమయానికి మార్కెట్‌కు పంపలేక, రవాణా ఖర్చులు పెరిగి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులకు, ఫిర్యాదు చేసినా, ఎటువంటి స్పందన లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు స్పందించి, తక్షణమే ఆక్రమణలను తొలగించాలని, చెట్లను నరికించి, పుంత రోడ్డును తిరిగి యథాస్థితికి తీసుకువచ్చి రోడ్డుకి శాశ్వత పరిష్కార మార్గం చేపట్టాలనితమను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కారింకి సత్య ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.





## ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి:**

ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని కోదాడ శాసనసభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నడిగూడెం మండలం నకు చెందిన 49 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి,సర్పంచులు దున్నా శ్రీనివాస్,గోసుల రాజేష్,కంభంపాటి సరిత చైతన్య,కేశగాని సరిత లక్ష్మణ్, విమలపంగు సరోజినీ రంగయ్య,చక్రాల ఉమా పిచ్చయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిని విజయవర్ధన్ రెడ్డి,గడ్డం మల్లేష్ యాదవ్, దేవబత్తిని రమేష్ ప్రసాద్,బాణాల నాగరాజ్,పాతకోట్ల నాగేశ్వరరావు,గుజ్జా అంజి,నలమాధ వీరబాబు,భారీ వెంకన్న,సోమగాని రవి,బొడ్డు గోవర్ధన్, పోలంపల్లి వీరయ్య, కంభంపాటి శ్రీనివాస్, ఉద్దండు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రామప్రభు ఆధ్వర్యంలో 10వ వారానికి చేరుకున్న మహా అన్నదాన కార్యక్రమం..

**మియాపూర్ నీలగిరి వార్త ..**


అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాల్లో భాగంగా 10వ వారపు మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నిరుపేదలు, వృద్ధులు, నిరాశ్రయులకు ప్రేమతో అన్నదానం చేసి, సమాజ సేవే పరమావధిగా ట్రస్ట్ ముందుకు సాగుతోందని అట్టేపల్లి రామప్రభు తెలిపారు. ప్రజలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శ్రీరాములు, పాండు, వినీత్, సుధాకర్, శోభారాణి, స్వప్న, హర్షిణి, కల్పన, కవిత, భావన, సుజాత, అరుణ, నర్మదా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా తోట

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో తాళ్లపూడి మండలం కాపు సంఘం ఆధ్వర్యంలో, సంఘం అధ్యక్షులు నామా ప్రకాశం సారథ్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 79వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్, వైఎస్సీపీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజకవర్గం పరిశీలకులు తోట రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కులమతాలకు అతీతంగా, అన్ని రాజకీయ పార్టీల నాయకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ, వంగవీటి రంగా కేవలం ఒక నాయకుడే కాదని, ఆయన నిరుపేదలు, బడుగు బలహీన వర్గాల గుండెల్లో నిలిచిన ఆరాధ్య దైవమని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రంగా చేసిన పోరాటాలు అజరామరమని ఆయన గుర్తుచేశారు. ఆనాటి కాలంలో అన్యాయాన్ని ఎదిరించడంలో రంగా చూపిన తెగువ, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరం నాయకులకు ఆదర్శనీయమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రజల ఆత్మగౌరవం కోసం, వారి హక్కుల సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రంగా చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని, అదే ఆయనను ప్రజల మదిలో 'ఆశాజ్యోతి'గా నిలిపిందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి వైఎస్సీపీ మండల అధ్యక్షుడు నరలశెట్టి వీరవెంకట్రావు, గెడ్డం గాంధీ, నలకుల వేణు, కోడి గంగారావు, ముప్పనపల్లి వెంకన్న, గంగివరపు శ్రీనివాసు, తోట గణపతి, జవ్వాది గంగారావు, మలవరపు రాధాకృష్ణ, హరీష్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు, అభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిషప్ మెంటే బాబు అష్కనజు ని ఘనంగా సన్మానించిన క్రైస్తవ సంఘ పెద్దలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



వైఎస్సార్సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన బిషప్ మెంటే బాబు అష్కనజును రాజమండ్రి అగాపే ప్రేయర్ హౌస్‌లో స్థానిక సంఘ కాపరి పాస్టర్ జీవన్ మూర్తి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్ రెవ. డాక్టర్ విజయ సారథి, బిషప్ నవీన్ కుమార్ కానూరు, రెవ. రాంబాబుతో పాటు పలువురు దైవజనులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిషప్ మెంటే బాబు అష్కనజు మాట్లాడుతూ, క్రైస్తవ సమాజ అభ్యున్నతి కోసం తాను నిరంతరం శ్రమిస్తానని, క్రైస్తవ సంఘాల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

## దేవరకొండలో 'వాయిస్-4' శిక్షణ కార్యక్రమం

### మహిళా సాధికారతకు నాయకత్వ నైపుణ్యాలే పునాది

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం నాడు మహిళల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించి, సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా చేయడమే లక్ష్యంగా 'వాయిస్–4' శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత స్వేచ్ఛ నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ నైపుణ్యాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న మహిళలకు సమాజంలో నాయకత్వ పాత్రను ఎలా పోషించాలి, సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలి, సమర్థవంతమైన సంభాషణ ద్వారా ప్రజల్లో అవగాహన ఎలా పెంచాలి అనే అంశాలపై నిపుణులు వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకుని ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత రంగాల్లో మరింత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ, ఇలాంటి శిక్షణలు గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు నాయకత్వ లక్షణాలను మరింత మెరుగుపరుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం కవిత, హెచ్ డబ్ల్యు ఓ శేఖర్ రెడ్డి ఉపాధ్యాయులు వాయిస్ టీమ్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య వర్ధంతి ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా శనివారం కామారెడ్డి ఐడీఓసీ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్. వై. గిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన తొలి అమరవీరుడని అన్నారు. భూమి కోసం, పీడిత ప్రజల హక్కుల సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడిగా ఆయన చరిత్రలోచిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి నర్సయ్య, బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, జిల్లా అధ్యక్షులు భూమన్న, శ్రీనివాస్, చింతల శంకర్, జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, బహుజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## మాదాసు సంజీవ్ బీసీ యువజన సంఘం అధ్యక్షులు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మదాసు సంజీవ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో దొడ్డి కొమరయ్య , స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , మాదాసు సంజీవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వారి వర్ధంతుల సాక్షిగా పాఠశాలలు , హాస్టళ్లు దయనీయ స్థితిలో ఉన్నాయని కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాలలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు సకాలంలో విద్యార్థులకు అందజేయడంలో రాష్ట్ర విద్యాశాఖ తీవ్ర వైఫల్యం చెందిందని విమర్శించారు. అలాగే విద్యార్థులకు సరిపడ ఉపాధ్యాయులు లేక ఒక్కొక్క ఉపాధ్యాయుడు రెండు మూడు సబ్జెక్టులు బోధించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. విద్యార్థులకు తక్షణమే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించాలని , మరుగుదొడ్లు శుభ్రపరిచి, డోర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , జిల్లా ఉపాధ్యక్షులు గుడిసెల రమేష్ గౌడ్ దుప్పటి పల్లి మురళి, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్, విద్యార్థి సంఘం అధ్యక్షులు నారోజు రాకేష్ మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు దేవరకొండ సంతోషి లక్ష్మి , పోకల విజయ్ గంగిపల్లి సతీష్ కట్ట సంజీవ్ శంకర్ పాల్గొన్నారు



# హైదరాబాద్ డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మూడపల్లిలో రూ. 200 కోట్ల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన.

రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హైదరాబాద్ డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2,600 మంది విద్యార్థులకు వసతి, కార్పొరేట్ స్థాయి విద్యతో కూడిన ఈ విద్యాసంస్థను 18 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులు తీసుకొస్తోందన్నారు. అలాగే వేములవాడ నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, రుద్రంగిలో ఏటీసీ, రాజన్న ఆలయ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల విస్తరణ వంటి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భూమి ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# వేములవాడ నాయీ బ్రాహ్మణ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక..

## సేవల ధరల పెంపు నిర్ణయం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నాయీ బ్రాహ్మణ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు ప్రస్తుతం పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను దృష్టిలో ఉంచుకుని హెయిర్ కటింగ్, షేవింగ్ తదితర సేవల ధరలను పెంచాలని నిర్ణయించారు. అనంతరం సంఘం నూతన అధ్యక్షుడిగా సముద్రాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సూత్రం శ్రీనివాస్, ఇన్నారం రమేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం తిరుపతి, సంయుక్త కార్యదర్శిగా కొత్వల నర్సింహులు, కోశాధికారిగా వెలిశాల శ్రీకాంత్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా సూత్రం రమేష్, కళ్యాణం లక్ష్మణ్, గంగిపల్లి రవి, వెల్దిరాజు, సారం పెల్లి సంతోష్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సముద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి కృషి చేయడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే దిశగా సంఘం పనిచేస్తుందని తెలిపారు. అలాగే, పెరిగిన ఖర్చులను దృష్టిలో ఉంచుకుని సేవల ధరలను సవరించినట్లు వెల్లడించారు. సభ్యులంతా ఐకమత్యంతో సంఘం అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఐ వి వై విద్యాసంస్థలో విద్యార్థుల ఎన్నికలు.

## విద్యా సంస్థలో వినూత్నంగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ

## ప్రజాస్వామ్యం విలువలకు నాంది పలికిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 4**

సీతారాంపూర్ లోని ఐ వి వై (సి బి ఎస్ సి)విద్యా సంస్థలో 2026--27 విద్యా సంవత్సరానికిసంబంధించిన స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అధ్యక్షులుగాఉపాధ్యక్షులుగాఅకాడమీ కల్చర్ స్పోర్ట్స్ డిస్ప్లే డెలిగేట్స్ హౌస్ కెప్టెన్ ఎంపికకోసం నిర్వహించినఈ ఎన్నికల్లో విద్యార్థులుఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి, బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా ఓటు వేయడం విశేషంగా ఆకట్టుకుంది. ఎన్నికల నిర్వహణలో ప్రజాస్వామ్య వ్యవస్థలో అనుసరించే విధానాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిచయం చేశారు. సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ కో చైర్మన్ దాసరి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ, "నేటి విద్యార్థులే రేపటి నాయకులు. పాఠశాల స్థాయిలోనే ప్రజాస్వామ్య విలువలు,నాయకత్వ నైపుణ్యాలు, సేవాభావం, బాధ్యతను అలవర్చుకునే అవకాశాన్ని ఇలాంటి ఎన్నికలు కల్పిస్తాయి. ఓటు విలువను తెలుసుకుని సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని" విద్యార్థులకు సూచించారు. అనంతరం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలలో విజయం సాధించిన ప్రెసిడెంట్ = హాసి గ్రేడ్ 8 , వైస్ ప్రెసిడెంట్ దీ నేహాల్ గ్రేడ్ –9,మరియువివిధ రకాల టీం కెప్టెన్లుగా దీతన్విత గ్రేడ్ –9,ాకనిష్క రెడ్డి , గ్రేడ్ –9,ాభవ్య శ్రీ గ్రేడ్ –9, ా సహర్ష్ రెడ్డి ఖ హరినాక్షి ,చీరితన్య రెడ్డి , జియాన్స్ మిశ్రా , + ప్రజ్వేష్ రెడ్డి ,ఎఐషాని , వీ శ్రీజ య్ ,దీహానైక విజేతలుగానిలిచారు తదుపరి పాఠశాల యాజమాన్యం వారిని ప్రశంసించారు .





# కేంద్రమంత్రి,ఎమ్మెల్యేపై విమర్శలుచేసినవ్యక్తి పై కేసు.

## ఎల్ ఎం డి పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 04**

తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో పగిడిపల్లి శ్యామ్ (తెలంగాణ శ్యామ్)పై ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. ఈ మేరకు శనివారం రోజున గుండ్లపల్లి గుడుగుల కొండపూర్ సర్పంచ్, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ , నాయకులు బొంతల కళ్యాణ్ చంద్ర, గాజె రమేష్, చింతం శ్రీనివాస్ , సుగుర్తి జగదీశ్వర చారి, ,గడ్డం అరుణ్ , బూట్ల శ్రీనివాస్ లతో కలిసి లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వివరాల్లోకి వెళితే... గత జూన్ 20న కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు వర్గాల మధ్య చిన్నపాటి వివాదం జరిగింది. ఈ వివాదానికి ఎటువంటి సంబంధం లేని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై పగిడిపల్లి శ్యామ్ అలియాస్ తెలంగాణ శ్యామ్ బాధ్యతారహితంగా, రెచ్చగొట్టేలా మాట్లాడారని అజయ్ వర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు. జూలై 2వ తేదీన ఒక యూట్యూబ్ న్యూస్ ఛానల్ (జి. 8 )లో తెలంగాణ శ్యామ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి , ఎమ్మెల్యే "గ్రామానికి వస్తే చెప్పులతో కొట్టండి" అంటూ ప్రజలను రెచ్చగొట్టేలా , ప్రేరేపించేలా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రకమైన వ్యాఖ్యలు గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను, ప్రజా ప్రతినిధులను అవమానించేలా ఉన్నాయని ఫిర్యాదుదారుడు సొల్లు అజయ్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను సిడి పోలీసులకు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి, తక్షణం తెలంగాణ శ్యామ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అజయ్ వర్మ కోరారు.




# ఆర్టీసీ కార్గోను ప్రైవేటు పరం చేస్తే ఉద్యమమే.

## సిపిఐ జిల్లా కార్యదర్శిపంజాల శ్రీనివాస్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జులై 04**



లాభాల బాటలో నడిచే ఆర్టీసీ కార్గోను ప్రైవేట్ పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూడడం సిగ్గుచేటైన చర్య అని వెంటనే ఆర్టీసీ కార్గో ప్రైవేట్ పరం చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలొ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత ప్రభుత్వంఆర్టీసీనష్టపోతుందనే ఉద్దేశముతో ఆర్టీసీలో కార్గోను ప్రవేశపెట్టిందని దీని ద్వారా ఎన్నో లాభాలు ఆర్టీసీ గడిచిందని కానీ నేడు అదే కార్గో అప్పుల ఊబిలోకి పోయిందనే సాకుతో ఇప్పుడున్న ప్రభుత్వం ప్రవేట్ పరం చేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గుచేట ఆయన చర్యని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం కార్గో ద్వారా ఏటా వంద నుంచి 120 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆదాయం వస్తుందని దీనిని గతంలో జరిగినటువంటి టెండర్లలో 35 కోట్లకు ఒక ప్రైవేటు సంస్థకు టెండర్ అప్పగించడం చూస్తుంటే ఇందులో అవినీతి జరిగిందనిఅర్థమవుతుందన్నారు. ఆర్టిసి సంస్థను కాపాడాల్సినటువంటి పెద్దలే సంస్థను పూర్తిగా నష్టాల్లో చూపించి మూసివేయాలని కుట్రలకు పూనుకోవడం సిగ్గు మాలిన చర్యని ఆయన విమర్శించారు. కొత్తగా ఏర్పాటు అయిన అగ్రిమెంట్ ఈ ఆగస్టు ఒకటి నుంచి అమలయ్యే అవకాశం ఉందని దీంతో కార్గో పై ఆధారపడ్డ దాదాపు 500 మందికి పైగా హమాలీల బతుకులు రోడ్డున పడే ప్రమాదం కూడా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కార్గో ప్రైవేటీకరణను నిలిపివేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పంజాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.